vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

**విలేకరులు కావలెను** వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు  తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 01  సంచిక : 106  ఆదివారం , మే 17, 2026 ,  పేజీలు -08  వెల : 2 /-

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



**హైదరాబాద్,మే 16 :** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు మిగతా2లో...

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

- నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా
- మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన




## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 16** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో మిగతా2లో...

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



**హైదరాబాద్,మే 16 :** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ మిగతా2లో...

## జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

- ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన
- సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మే 16 :**దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెస్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత మిగతా2లో...



## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**న్యూఢిల్లీ,మే 16 :**సెమీకండక్టర్ల విషయం లో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం.. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**న్యూఢిల్లీ,మే 16:** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. మిగతా2లో...

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

- ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం




**విజయవాడ,మే 16:** మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదే శాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీని వల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ మిగతా2లో...




బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి: మంత్రి సీతక్క సూచన



**హైదరాబాద్,మే 16 :** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాల న్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి మిగతా2లో...

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించా రు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు.

చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిండి. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 – 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు.

2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 200 2లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండా లన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయ న్నా రు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్



విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశం లోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవు తున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపి స్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగ య్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవా రమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారత దేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎలాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎలాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

# బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు



**శ్రీకాకుళం,మే 16 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ,మే 16 :** కొందరిని తాను పరాన్నజీవులుగాలేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా (వీవఒఖు), సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**వాషింగ్టన్,మే 16:** ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదే విధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మొన్న షాద్ నగర్ నేడు తాండూరు మారని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం

- పేదప్రజలప్రాణాలతోచెలగాటమాడుతున్నటువంటి వైద్య సిబ్బంది
- తక్షణమే ఆ వైద్యులను వైద్యశాఖ అధికారులు విధుల నుండి సస్పెండ్ చేయాలి
- ఎండి .ముస్తఫా తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు



వార్త పత్రిక షాద్ నగర్ మే 16: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో దారుణం కనువిప్పు కానీ ప్రభుత్వ అధికారులు పేదవారిపై ఎందుకింత నిర్లక్ష్యం ప్రభుత్వ అధికారుల ఫిబ్రవరి 7న ప్రసవ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన భవ్య షాద్ నగర్ నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిండు నిర్లక్ష్యం ఒక మహిళా ప్రాణం మీదికి తెచ్చింది కాన్పు కోసం వచ్చిన మహిళకు వైద్యం చేసిన సిబ్బంది గర్భసంచిలోనే ప్యాడ్ మరిచిపోయిన ఘటన స్థానికంగా సంచలనం రేపుతుంది కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న భవ్య ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఆ తర్వాత ఇంటికి వెళ్ళింది భవ్యకు ఆ క్షణం నుండి కడుపునొప్పి ప్రారంభమైంది రోజులు గడిచే కొద్దీ నొప్పి తో పాటు రక్తస్రావం బ్లీడింగ్ కూడా మొదలైంది. దీనిపై మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించగా వారి కేవలం మందులు రాసి ఇచ్చారు ఆ మందులు వాడిన నొప్పి తగ్గిన తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రి కూడా చూపించారు ఎంతమంది వైద్యులు చూపించిన స్కానింగ్ చేయించిన అసలు విషయం బయటకు పడలేదు ఇలా సుమారు మూడు నెలల పాటు ఆమె తీవ్రమైన నరకయాత్ర అనుభవించింది వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది ఎలా ఆమె మే 9వ తేదీ తమకు పరిచయం ఉన్న ఒక మహిళ డాక్టర్ను బాధితురాలు సంప్రదించింది సదరు డాక్టర్ భవ్యకు శూన్యంగా పరిశీలించి గర్భసంచిలో కాంతి సమయంలో వదిలేసిన ప్లాట్ బయటపడింది ప్యాడ్ లోపల ఉండి పోవడంతో పూర్తిగా పాడైపోయిన దుర్వాసనపై బయటకు రావడం కుటుంబ సభ్యులు మరియు డాక్టర్ నిర్లక్ష్యానికి మరికొన్ని రోజులు ఆలస్యమై ఉంటే కడుపులో ఇన్ఫెక్షన్ చోకి చనిపోయే ప్రమాదం ఉండేదని చెప్పవచ్చును సిబ్బంది ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అనే దానిపైన వివరించుకోవాలి . మొన్న భవ్య నేడు ఆర్తి బషీరాబాద్ మండలం నామంగి గ్రామానికి చెందిన ఆర్తి అనే గర్భిణీ తన మొదటి ఖాన్ను కోసం మే 3న భర్త రమేష్ తో కలిసి తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో చేరింది ఆమెకు వైద్యులు నార్మల్ డెలివరీ చేశారు బాబు పుట్టాడు అయితే మొదటి కాన్పు కావడంతో కాన్పు సమయంలో కడుపు లోపల కాటన్ పత్తి పెట్టేసి అలాగే కుట్లు వేశారు రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ జిల్లాలో వైద్యుల నిర్లక్ష్యాలు ప్రాణాలతో చెలగాట్లు మారుతున్నటువంటి ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన వారం రోజుల తర్వాత ఆర్తి తీవ్రమైన అనారోగ్యానికి గురైంది దీంతో ఆమె అత్తవారిల్లు ఉన్న కర్ణాటకలో కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లగా అక్కడ స్థానిక వైద్యులు పరీక్షించారు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా లోపల కాటన్ నుంచి కుట్లు పేడం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకింది వారు నిర్ధారి ఛద్దింతో అక్కడ వైద్యులు లోపాల ఉన్న కాటన్ తొలగించారు ఇన్ఫెక్షన్ తీవ్రం కావడంతో తీవ్రమైన జ్వరము విపరీతంగా రావడంతో బాధితులు మళ్లీ తాండ ప్రభుత్వాసుపత్రికి వచ్చారు అక్కడ చేరిన 48 గంటలు గడిచిన పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో జ్వరం తగ్గట్టుకోవడంతో దీంతో అక్కడి వైద్యులు బాత్యాహితంగా వ్యవహరిస్తూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకువెళ్ళమంటూ ఉచిత సలహాలు ఇచ్చి చేతులు వచ్చేశారు గత్యంతరమైన పరిస్థితిలో బాధితులు ఆర్తిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు ఇందుకు ఇలా జరుగుతుంది ప్రభుత్వం ఆస్పత్రుల్లో ఇలా జరగడానికి గల కారణమేమిటి వారి ఆలోచన విధానం ఏమిటి? ఇలాంటి పేదవారుకు తిననీకే లేకపోవడం ఆర్థిక స్థితిగతు సరిగా లేకపోవడం ఇవన్నీటికి కారణము ప్రభుత్వ అధికారుల లేకపోతే ప్రజలతో ప్రాణాలు చెలగాటమాడుతున్నట్టు వైద్య సిబ్బందిదా ఇప్పటికైనా కళ్ళు తెరుస్తుందా వైద్య అధికారుల బృందం లేకపోతే పేదవారి ప్రాణాలతో చెలగాటమాడుతుందా ఇప్పటికైనా మారాలి ప్రభుత్వము వైద్య ఆరోగ్యం పై ఇలా జరిగినటువంటి ఘటనపై తీవ్రంగా ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి ఇలాంటి నిర్లక్ష్య ధోరణికి ఈనాటి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది ఆరోగ్యశాఖ మంత్రివర్యులు కూడా దీనిపై వెంబడి స్పందించి అధికారులని బర్తరఫ్ చేయవలసిన అవసరం ఉంది పేదవారితో ప్రాణాలతోచెలగాటమాడుతున్నటువంటి వైద్య సిబ్బంది ఇప్పటికైనా కళ్లు తెరిచి తమ యొక్క ఆలోచన విధానాన్ని కన్ను తెరిస్తే బాగుంటుందని ప్రజాసంఘాల యొక్క అభిప్రాయం ఇప్పటికీ మారని కూడా వైద్య సిబ్బంది తీరు మారేదేలా మారుపొచ్చేదేలా దీనికి కారణము అధికారుల లేకపోతే ప్రజల స్పందించవలసిన అవసరం ఎంతగానో ఉంది ఇప్పటికైనా వైద్య వైద్య అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఉదాహరణ అని చెప్పవచ్చును ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా కన్ను తెరవాలని ఆశిస్తున్నాం.

## శని త్రయోదశి సందర్భంగా శనేశ్వర ఆలయాన్ని సందర్శించిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) : గండిపేట్ వార్తాపత్రిక: శని జయంతి సందర్భంగా శనివారం శంషాబాద్ సమీపంలోని మదనపల్లిలో శ్రీ శనైశ్చర ఆలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయ కులు. శనివారం ,శనిజయంతి మరియు అమావాస్య కలిసి రావడంతో ప్రత్యేక పూజలు నిర్వ హించి' భక్తులు స్వామి వారికి తైలాభిషేకం ,నువ్వుల దానం, మరియు నిమ్మకాయల మాలలు సమర్పించి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, భోగాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్



రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తాపత్రిక: ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎలక్షన్లను లక్ష్యంగా పెట్టుకొని పని చేసిన మోడీ ప్రభుత్వం, ఎలక్షన్స్ అయిపోగానే పెట్రోల్ డీజిల్ విషయంలో మళ్లీ సామాన్యుడికి అన్యాయం చేసింది. నిత్యవసర సరుకుల ధరలు ఆధారపడి ఉండే పెట్రోల్ మరియు డీజిల్ ధరలు పెరగడం వల్ల వాటి ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. మొన్నటి వరకు ఎటువంటి ధరలు పెంచం అని ప్రకటించిన చీణూ ప్రభుత్వం శాసనసభ ఎలక్షన్ల ఓట్ల కోసం సామాన్యుడిని వాడుకుంది. ఎన్నికలు గడిచి నెల రోజులు తిరగకముందే పెట్రోల్, డీజిల్ మీద అమాంతం మూడు పెంచడం ఏమైనా చర్య. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విధించే సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటే ఆర్థిక ద్రవయోల్బణం పెరిగే అవకాశం ఉండదు మరియు పెట్రోలు డీజిల్ను జిఎస్టి పరిధిలోకి తీసుకొని వస్తే సామాన్యుడికి లాభం చేకూరుతుంది. కానీ కేంద్ర ప్రభుత్వం అటువంటి పని చేయడం లేదని కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్, మాట్లాడారు.

# పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువత మేల్కోండి

**- లేదంటే ఒంటరితనమే మీకు మీరు వేసుకునే శిక్ష అవుతుంది!!**



మిడ్జిల్,మే 16, (వార్త పత్రిక ) రిపోర్టర్ యండి.నిరంజన్ : ఈ రోజుల్లో మూడు పదుల వయసు దాటిన యువతి యువకులకు పెళ్లి ఎందుకు కావడం లేదు? ఎందుకు మూడు పదుల వయసు దాటినా ఏ ఒక్క సంబంధం కుదరడం లేదు? దానికి కారణం దేవుడు కాదు!జాతకం కాదు, సమాజం కాదు!!మీ అత్యాశ, మీ అహంకారం, మీ వ్యాపార దృష్టి!!!

మొదట అబ్బాయిల సంగతి చూద్దాం రండి...

అబ్బాయిల కోరికల చిట్టా కాదు! కాదు పెళ్ళి అనే వ్యాపారంలో కోరుకునే లాభాల చిట్టా ..అమ్మాయి అందంగా ఉండాలి ఉద్యోగం చేయాలి, పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాలి, లక్షలకు లక్షలు కట్నం తీసుకురావాలి, బంగారం, ఆస్తి కూడా ఉండాలి.అంటే ఏమిటి?అసలు మీకు భార్య కావాలా?

లేదా అందం ం జీతం ం కట్నం ం ఆస్తి అనే ప్యాకేజీ కావాలా? మీకు మీ జీవితాన్ని నడిపే శక్తి లేదా?మీ అసమర్థతను, చేతగా నితనాన్ని కప్పిపుచ్చుకోవడానికిఒక అమ్మాయి డబ్బు కావాలా?

ఇప్పుడు అమ్మాయిల సంగతి కూడా చెప్పాలి..

ఈరోజుల్లో అమ్మాయిలు ఏం తక్కువ కాదు రెండు ఆకులు ఎక్కువనే చదివారు అబ్బాయిలకంటే!అబ్బాయి అందంగా ఉండాలి.నెలకు లక్షరూపాయలు సంపాదించాలి, అత్తమామల దగ్గర ఉండకూడదు, పెళ్లైన వెంటనే వేరు కాపురం పెట్టాలి. పెద్ద పెద్ద ఆస్తులు ఉండాలి.అంటే ఏమిటి?మీకు భర్త కావాలా?లేదా రెడి మేడ్ లైఫ్ ప్యాకేజ్ కావాలా?

ఇద్దరూ కలిసి పెళ్లిని..బజార్లో అమ్మే సరుకులా మార్చేశారు. "ఇది సరిపోలేదు""అది ఇంకా బెటర్ వస్తుంది""ఇంకొంచెం ఆగితే మంచి మ్యాచ్ దొరుకుతుంది"అంటూ వయసు పెరిగిపోతుంది.సంబంధాలు తగ్గిపోతాయి.చివరికి మిగిలేది ఒంటరితనం!మూడు పదులు దాటాక అకస్మాత్తుగా బుద్ధి వస్తుంది: "అయ్యో... నేను చాలా ఎక్కువగా ఆశించానేమో"

"అయ్యో... మంచి సంబంధాలు వదులుకున్నానేమో"అప్పటికే ఆలస్యం. అప్పుడు చేసుకోవాలన్నామీకు ముందుకు వచ్చే వాళ్లు ఉండరుమీరు మీ షరతులు తగ్గించుకున్నా అప్పుడు మిమ్మల్ని నమ్మే వాళ్లు, మిమ్మల్ని చేసుకునేవాళ్ళు ఎవరూ ఉండరు!

"ఎందుకు ఇంత లేట్?" అనే ప్రశ్న మిగులుతుంది.

ఇదే జీవిత సత్యం!!పెళ్లి అనేది జీతాల పోటీ కాదు!

అందాల ప్రదర్శన కాదు!!ఆస్తుల లెక్క కాదు!!!

పెళ్లిఅనేది ఇద్దరూ కలిసి ఎదగడానికి, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి జీవితాన్ని పంచుకోవడానికి..!ఓ యువతా...

ఈరోజు మీకు ఉన్న ఎంపికలురేపు ఉండవు.అత్యాశను ప్రేమ అనుకుంటేచివరికి మిగిలేది పశ్చాత్తాపమే.ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి:పర్ఫెక్ట్ మనిషి ఉండడు!పర్ఫెక్ట్ ప్యాకేజ్ అనేది మాయ!!మంచి మనసు, అర్థం చేసుకునే గుణమే నిజమైన సంపద!!!లేకపోతే మీరు పెళ్లిని వ్యాపారంగా చేసినందుకు జీవితం మిమ్మల్నిఒంటరిగా నిలబెడుతుంది.గుర్తుపెట్టుకోండి..

మన అమ్మానాన్న ఎలా ఉన్నా మనకు నచ్చుతారు,

మన తోబుట్టువులు ఎంత అందవికారంగా ఉన్నా


మనకి ఇబ్బంది అనిపించదు.కానీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు మాత్రం ఇంత అందంగా ఉండాలి, అంత లావుఉండాలి, ఇంత పొడుగు ఉండాలి, ఇంతే వయసు ఉండాలి ఇలా వంద క్వాలిఫికేషన్స్ చూస్తాం. ఇది చాలా తప్పండి..!

అమ్మా నాన్నలు మనకెందుకు అందంగా కనిపిస్తారంటే..

అమ్మా నాన్నల మనసుని ప్రేమిస్తాం.కానీ జీవిత భాగస్వాముల శరీరాన్ని ప్రేమిస్తాం. అందుకే అందం అందం అని ఎగబడుతున్నాం.అందం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోండి..! మంచి మనసున్న వారు ఏకంకండి ప్లీజ్!అందం అందం అని పాకులాడితే,ఆస్తి ఆస్తి అనే ఎగబడితే,కట్నం కట్నం అని కోరికలు పెంచుకుంటూ పోతే శాలరీలనీ, ప్యాకేజీలని అత్యాశలకు పోతే ..చివరికి మీ ముఖం చూసే మనిషికూడా ఉండదు!మీ జీవితంలోకి వచ్చే జీవిత భాగస్వామి ఉండదు!ఇది వార్నింగ్ అనుకోండి, సలహా అనుకోండి!మీరేమనుకున్నా నా సందేశం ఇదే.

## అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి

**- మున్సిపల్ చైర్మన్ కు సిపిఎం పార్టీ వినతి**



వార్త పత్రిక షాద్ నగర్ మే16 :పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నారు నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్తితులు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పాదదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని వారు ఉన్నారు

- రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి
- ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి
- నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

"ఇ ల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు దానిని వెంటనే అమలు చేయాలి!" ఈ కార్యక్ర మ ంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బోగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విన్నతి పత్రం అందజేత

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య




వార్త పత్రిక షాద్ నగర్ మే16:కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఈడీయం చేస్తూ ఆయిల్ కంపెనీలు అన్నిటిని ప్రైవేటుపరం చేసి ఆయిల్ కంపెనీలు ఇష్టం వచ్చి నట్టుగా ధరలు పెంచుతుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అని మండిపడ్డారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు దేశాన్ని ఏలే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించి ధరలను నియంత్రించే విధంగా నరేంద్ర మోడీకి తలలో కనిపించైన చెప్పాలి అంబేద్కర్ అని వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వం ఉన్నదా లేదా అన్నట్టుగా అనిపిస్తుందని వారన్నారుధరల మీద నియంత్రణ లేదు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంబడి ధరలుపెంచి ప్రజలకు అధిక భారాన్ని మోపుతున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం కాదని ఇది కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల ప్రభుత్వమని వారు ఆరోపించారు ఓడ ఎక్కిన తర్వాత ఓడ మల్లయ్య ఓడ దిగినంక బోడి మల్లయ్య అనే చందస్తంగా ప్రభుత్వ పాలన ఉందని సందర్భానుసారం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్నినిలబెట్టుకోవడంతోపాటు ప్రజలం మోసగించే విద్య నరేంద్ర మోడీకి తప్ప ఇంతకుముందు పరిపాలన చేసిన ఏ ఒక్క ప్రధానమంత్రి కి లేదని అన్నారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజల మీద పారం మోపడం సరైనది కాదు అని మండిపడ్డారు పడ్డారు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలపై ప్రేమే ఉంటే ఆ భారాన్ని ప్రభుత్వం భరించాలి తప్ప ప్రజల మీద మోపకూడదని వారుఇతవు పలికారు ఇకనైనా పునరాలోచన చేసి పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ కొత్తూరు మండల ఏ ఐ టియు సి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి ఫరూక్నగర్ మండల నాయకులు రాములు గౌడ్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి:బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీమల సత్యనారాయణ డిమాండ్



వార్త పత్రిక:టేకులపల్లి,మే 16 :పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌ను రాజకీయ అండదండలతో అరెస్ట్ చేయకపోవడం అత్యంత దుర్మార్గపు చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీమల సత్యనారాయణ తీవ్రంగా ధ్వజమె త్తారు దేశంలో,రాష్ట్రంలో చట్టాలు పేదవానికి ఒకలా, అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు మరోలా వర్తింపజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని కూనీ చేస్తున్నారని మండి పడ్డారు.బీజేపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకరికొకరు సహకరించుకుంటూ చట్టాన్ని తమ చుట్టంగా మార్చుకున్నాయని ఆయన విమర్శించారు.పోక్సో కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేయాల్సి ఉండగా,ప్రత్యేక దర్యాప్తు బృందం పేరుతో తాత్సారం చేయడం సిగ్గుచేటన్నారు.దేశంలో ఇప్పటివరకు ఎన్ని పోక్సో కేసులపై'సిట్'వేశారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిందితుడిని ఇంతవరకు న్యాయస్థానం ముందు హాజరుపరచకపోవడం పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతోందని సత్యనారాయణ విమర్శించారు.ముఖ్యమంత్రి తన వద్దే హోంశాఖను ఉంచుకుని కూడా,కేంద్ర మంత్రి కుమారునికి ఈ విధంగా నిస్సిగ్గుగా సహకరించడం చూస్తుంటే...కాంగ్రెస్,బీజేపీల వైఖరి"ఢిల్లీలో కుస్తీ - గల్లీలో దోస్తీ"అన్నట్లుగా ఉందని రాష్ట్ర ప్రజలకు అర్థమైపోయిం దన్నారు .తక్షణమే బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసి,బాధితులకు పూర్తి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

# ధరల పెంపుతో దేశ ప్రజలపై పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్




చౌటుప్పల్, మే 16,(వార్త పత్రిక);పెట్రోల్,డిజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని తద్వారా సామాన్య ప్రజలు రోజువారీ ఖర్చులు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపిఐ పట్టణ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి అన్నారు.నేడు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో హైవే పై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 5 రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి ధరలు పెంచకుండా ఎన్నికలు ముగిసిన వెంటనే పొదుపు మంత్రాన్ని చెప్పిన మోడీ ఇలా ధరలు పెంచి ప్రజల్ని మోసం చేయడమే నని అన్నారు. ఒక పక్క దేశంలో చమురు నిల్వలకు కొరత లేదని ప్రకటన చేస్తూ,కార్పొరేట్ శక్తుల చేతికి అప్పచెప్పి ఇలా మాటిమాటికి ధరలు పెంచి ప్రజల్ని మోసం చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమశీలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం,పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, బేధరకోట యాదయ్య,దాసరి మనోహర్, ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు ముప్పిడి నర్సింహా, దామ లింగస్వామి, దేశగాని శ్రీను, గోసుకొండ మహేష్,బేడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్‌లో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమం ఘనంగా జరిగింది



తుగ్గలి మే16 (వార్తాపత్రిక):-మండల లోని తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్లలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్సైలు తుగ్గలి ఎస్సై పి ,నరేష్ మరియు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున, సిబ్బంది అందరూ కలిసి తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి

**– రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**



**చౌటుప్పల్,మే 16,(వార్త పత్రిక);**చౌటుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు చేస్తూ తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాలు పడి పండించినటువంటి పంటలు మార్కెట్ తీసుకువెళ్తే రైతులను తూకం వేసేటప్పుడు మోసం చేస్తున్నారు రైతులు ధర్నా నిర్వహించారు ధాన్యం వే బ్రిడ్జి కాంటాలను పట్టుకొని ఒక లారీ లో మూడు క్వింటాల 70 కేజీలు ధాన్యము తూకంలో తేడా వచ్చిందని నిలదీయడం జరిగింది రైతులు మార్కెట్ యార్డులలో నిరసన కార్యక్రమం చేస్తున్న సందర్భంలో చౌటుప్పల్ ఎమ్మార్వో ఆర్ఐ ప్రభుత్వ అధికారులు వచ్చి అట్టి వే బ్రిడ్జిని పరిశీలించడం జరిగినది అనంతరం వే బ్రిడ్జిని సరి చేయడం జరిగినది ఏ సమయంలో వర్షాలు వస్తాయో అర్థం కావడం తెలియక రైతులు చాలా ఇబ్బందులుగా పడుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు మిల్లర్ల పై చర్య తీసుకుని రైతుల ధాన్యాన్ని వేగవంతము చేయగలరని అధికారులను కోరుచున్నాము.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దోనూరి నర్సిరెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చీరిక అలివేలు,సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్,రైతు సంఘం నాయకులు జక్కిడి గోపాల్ రెడ్డి,ఆకుల ధర్మయ్య,బత్తుల దాసు,బోయ యాదయ్య, బొక్క యాదిరెడ్డి,నరసింహ, శంకరయ్య,లక్ష్మమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## పంతంగి టోల్ గేట్ వద్ద 431 కిలోల గంజాయి స్వాధీనం




**చౌటుప్పల్,మే 16,(వార్త పత్రిక);**విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్ ఎన్ పి ఎస్ బృందం మరియు చౌటుప్పల్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో పంతంగి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించగా, యూ07+వీ 4617 (నకిలీ నంబర్ ప్లేట్) గల మహీంద్ర వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేసే సమయంలో అందులో ఉన్న నలుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుండి పారిపోగా, మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు 431 కిలోల గంజాయి స్వాధీనం అయింది ఇందులో 5 కిలోల చొప్పున 83 ప్యాకెట్లు మరియు 2 కిలోల చొప్పున 8 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు.పోలీసుల విచారణలో నిందితులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని, రాజమండ్రి ప్రాంతంలో రాకేష్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని సేకరించి ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు.అదుపులోకి తీసుకున్న నిందితుల వివరాలు సలీమ్ ా/శీ అన్వర్ వయస్సు: 34 సంవత్సరాలు,వృత్తి: డ్రైవింగ్ చిరునామా లిషాడి గ్రామం,మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం.అమన్ ా/శీ ఇలియాజ్,వయస్సు: 22 సంవత్సరాలు,వృత్తి: డ్రైవింగ్, చిరునామా: లిషాడి గ్రామం, మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఈ కేసులో అమీరుద్దీన్ మరియు ఫిరోజ్ (ఉత్తరప్రదేశ్) పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ ఆపరేషన్ చౌటుప్పల్ పోలీసుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది

## ములుగు జిల్లా జర్నలిస్ట్ సంఘశీ ఐ జె యు ఉపాధ్యక్షులుగా చింతల దేవేందర్

**– జర్నలిస్ట్ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులుగా తాడ్వాయి మండలానికి చెందిన చింతల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.**



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సంఘశీ సమావేశంలో ఈఎన్నిక జరిగింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఐ జె యు ములుగు జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ బాద్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా చింతల దేవేందర్ మాట్లాడుతు తమ పైనమ్మకంతో ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు మరింత బాధ్యత పెంచిశీదన్నారు. జర్నలిస్టులకు ఏసమస్య వచ్చిన స్పదిశీస్తానని, సంఘ సమస్యలపై ఎల్లప్పుడూ స్పందించి తన వంతు సంఘ అభివృద్ధికి జర్నలిస్టుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన తాడ్వాయి మండల విలేకరులు బండారి లక్ష్మణ్ కోట రమేష్, చల్లగొండ శ్రీకాంత్ చింతల సంపత్ ఎనిగంటి నరేష్, గొంది లక్ష్మణమూర్తి పురుషోత్తం, కొగిల సారయ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

### ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ సంఘం ద్వితీయ మహాసభను విజయవంతం

**– ములుగు, వెంకటాపూర్ (రామప్ప), జేడీ మల్లంపల్లి, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, నూగూరు వెంకటాపురం మండలాల జర్నలిస్టు మిత్రులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు**




**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**రాష్ట్ర కమిటీ సారధ్యంలో మే 15న కొనసాగిన ఎన్నికల ప్రక్రియలో జిల్లా బాడీలోని కోషాధికారి, సహాయ కార్యదర్శి ఉపాధ్యాక్షులు, ఈసీ మెంబర్లను ఏకగ్రీవం చేసిఅధ్యక్ష, కార్యదర్శులకు జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా 112 ఓట్లతో ఎమ్డీ షఫీ అహ్మద్‌ను, కార్యదర్శిగా 120 ఓట్లతో చిదురాల వాసుదేవ్ లను భారీ మెజార్టీతో గెలిపించిన జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలుసంఘ పటిష్టతకు మేము చేసిన సేవలను గుర్తించి మరోసారి మాకు బాధ్యతలు ఇచ్చిన పది మండలాల జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలుపుకుంటు ధన్యవాదాలు సంతోషం వ్యక్తం చేస్తున్నా అధ్యక్షులుఎమ్డీ షఫీ అహ్మద్ కార్యదర్శి చిదురాల వాసుదేవ్

# డ్రైనేజీలు,మోరీలు శుభ్రంగా ఉంటేనే డెంగీ,మలేరియా నివారణ సాధ్యం:డాక్టర్ తుకారం రాథోడ్

**–దోమలను నివారిద్దాం–డెంగీ,మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం**
**–మోరీలు,డ్రైనేజీల్లో చెత్త వేయడం చట్టరీత్యా నేరం**
**–"ఇప్పుడు మనం చేయగలం...ఇప్పుడు మనం తప్పక చేయాలి"–మలేరియా అంతానికి పిలుపు**







**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 16 :**ఇంటి పరిసరాలు,మురుగునీటి కాలువలు,మోరీలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే డెంగీ మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ స్పష్టం చేశారు.శనివారం ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా,జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రామదాస్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి భారీ అవగాహన ర్యాలీ,మానవహారం మరియు సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ తుకారం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ,ప్రపంచంలోనే అత్యధిక మానవ మరణాలు అత్యంత చిన్న కీటకమైన దోమకాటు వల్లే సంభవిస్తుండటం విచారకరమన్నారు.గ్రామాల్లోని డ్రైనేజీల్లో,మోరీల్లో ప్రజలు నిర్లక్ష్యంగా చెత్తాచెదారం వేయడం వల్ల మురుగునీరు సక్రమంగా ప్రవహించక,నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రవహించే కాలువల్లో చెత్త వేయడం ప్రజా ఆరోగ్య రక్షణ చట్టం ప్రకారం నేరపూరితమైన చర్య అని,ప్రజలంతా బాధ్యతగా మెలగాలని కోరారు.ఈ సంవత్సరం అంతర్జాతీయంగా మలేరియా నివారణకు మలేరియాను అంతమొందించే దిశగా ఇప్పుడు మనం చేయగలం...ఇప్పుడు మనం తప్పక చేయాలి అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నామని వైద్యాధికారులు గుర్తుచేశారు.ఆధునిక చికిత్సలు,వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చిన ఈ తరుణంలో,మన తరం లోనే మలేరియా,డెంగీలను పూర్తిగా తుడిచిపెట్టే అవకాశం ఉందని,అందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద ప్రతి మంగళవారం,శుక్రవారం తప్పనిసరిగా'డ్రై డే'పాటించాలని,నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచిం చారు. నీటి ట్యాంకులు,నిల్వ ఉంచే డబ్బాలపై మూతలు గట్టిగా ఉంచాలి.రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలి.ఇళ్ల కిటికీలకు,తలుపులకు దోమలు రాకుండా జాలీలు అమర్చుకోవాలి.శరీరం పూర్తిగా కప్పబడేలా నిండుగా బట్టలు ధరించాలి సూచనలు చేశారు.విపరీతమైన జ్వరం, తలనొప్పి, చలి,వణుకు,ఒళ్లు నొప్పులు,వాంతులు,తీవ్రమైన అలసట వంటి డెంగీ,మలేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని,తగిన చికిత్స పొందాలన్నారు."మన సంకల్పం–డెంగీ రహిత భారత్...ఆరోగ్యకరమైన కుటుంబం–సురక్షితమైన సమాజం"అని ఆయన పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల కటేశ్,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమారస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి,సీసీ రాంప్రసాద్,డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ గన్య,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,సబ్ యూనిట్ ఆఫీసర్ జాబిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే సూపర్వైజర్లు గుజ్జా విజయ,కౌసల్య సింగ్,నాగుబండి వెంకటేశ్వర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక,ధరణి, రుక్సానా,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి,దనసరి రాంబాబు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు హెల్త్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ సంధ్య పి.హెచ్.సి.చించోడు

**వార్త పత్రిక షాద్ నగర్ మే16:** భారతదేశంలో ప్రతి సంవత్సరం మే 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ డెంగు దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు లో డాక్టర్ సంధ్య ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని జండా ఊపి ప్రారం భించారు. ఈ ర్యాలీ హెల్త్ ఎడ్యుకేట్ ఆర్ జె శ్రీనివాసులు డెంగు వ్యాధి నివారణ గురించి దోమల నివారణ గురించి స్లోగన్స్ చెప్పుకుంటూ ర్యాలీని చించోడు గ్రామంలో ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటెడ్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ డెంగ్యూ ఒక ప్రమాదకరమైన వైరల్ జ్వరము అని, ఇది డెంగ్యూ ఫేవర్ వ్యాధిని కలిగించే ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ వచ్చినప్పుడు అధిక జ్వరం తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనుక నొప్పి శరీరం నొప్పులు వాంతులు మరియు చర్మంపై ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి అని, కొన్ని







సందర్భాల్లో ఇది ప్రాణాపాయం కూడా కలిగించవచ్చు అని జె.శ్రీనివాసులు చెప్పారు.అందుకే ముందు జాగ్రత్తలు చాలా అవసరమని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, నీటి ట్యాంకులు మరియు పాత్రలను మూతపెట్టడం, పాత టైర్లు మరియు కొబ్బరి చెక్కలలో నీరు నిల్వ కాకుండా తొలగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి డాక్టర్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలో పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. చివరగా నేను చెప్పేది ఒకటే అని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు "డెంగ్యూ పై అవగాహన పెంచుదాం...
దోమల పెరుగుదలను అరికడుదాం....
ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం."చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్. హెచ్. పి . వైద్య అధికారులు డాక్టర్ సంధ్య ,డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ, ఏఎన్ఎంలు లలిత, మధువాణి, హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసులు, మణెమ్మ మరియు ఆశలు పాల్గొన్నారు.

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం


**– మన ప్రాంతం మన బాధ్యత పేరుతో బ్రోచర్ విడుదల**



**చండూర్ వార్త పత్రిక మే 16 :** ప్రజల మన్ననలు పొందుతున్న చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం చండూరు: చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం– మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలు పెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకందారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# "కళ్యాణ చేయూత "ను అందజేస్తున్న సర్పంచ్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్

**వార్త పత్రిక షాద్ నగర్ మే16:**ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో నీ నాగర్ల గడ్డ తండా లో జరిగిన అంగోత్ హేమ్లీ బాయి సామ్యా నాయక్ గార్ల ద్వితీయ పుత్రిక అంగోత్ శిరీష గారి వివాహ వేడుక ఈ ఆదివారం జరుగగా ఆ వేడుకలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ పాల్గొని తను చేపట్టిన ""సర్పంచ్ ఆర్థిక సహాయ కళ్యాణ చేయూత ""ను రూపాయలు 5016/- విలువ గల చెక్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్,ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు మౌనిక రమేష్, కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్




పూజారి పెంటూ రిటైర్డ్ టీచర్ దశరథ్ సార్,సీనియర్ నాయకులు శంకర్,వెంకట్, సూర్య, విష్ణు, ఎన్ దశరథ్, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 16 టైర్ల లారీలతో చిన్న లారీ ఓనర్ల పొట్టకొట్టొద్దు కోయగూడెం బొగ్గు రవాణా వివాదంలో న్యాయం చేయాలని డిమాండ్!

వార్తాపత్రిక:టేకులపల్లి,మే 16 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల పరిధిలోని కోయగూడెం ఉపరితల బొగ్గు గని రవాణా రంగంలో తీవ్ర వివాదం నెలకొంది. ఇక్కడి నుండి నవభారత్,బీపీఎల్ సంస్థలకు బొగ్గు రవాణా చేసే కాంట్రాక్టులో కొత్తగా 16 టైర్ల భారీ లారీలను ప్రవేశపెట్టడం వల్ల స్థానిక 12,14 టైర్ల లారీ యజమానుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటోందని,వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని టేకులపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ మండిపడింది.శనివారం చుక్కలబోడు సమీపంలో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద 12,14 టైర్ల లారీల యజమానులు తమ వాహనాలను నిలిపివేసి శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు.ఈ సమాచారం అందుకున్న టేకులపల్లి ఎస్సై ఏ.రాజేందర్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని నిరసనను అడ్డుకునే ప్రయత్నం చేశారు.దీంతో తీవ్ర మనస్తాపానికి, ఆవేదనకు గురైన గుగులోతు రవి అనే లారీ యజమాని



ఒక్కసారిగా పురుగుల మందు(గడ్డి మందు)తాగి ఆత్మహత్యకు యత్నించాడు.అప్రమత్తమైన ఎస్సై,తోటి ఓనర్లు అతని చేతిలోని డబ్బాను లాక్కునే క్రమంలో సదరు లారీ ఓనర్ మరియు ఎస్సై పై పురుగుల మందు పడింది.ఈ ఘటనతో ఒక్కసారిగా అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావారణం చోటుచేసుకుంది.ఈ సందర్భంగా లారీ ఓనర్లు మాట్లాడుతూ,ఇల్లందుకు చెందిన కాంట్రాక్టర్ చిట్టిబాబు నిబంధనలకు విరుద్ధంగా 16 టైర్ల భారీ లారీలను ఇక్కడికి తీసుకువచ్చారని ఆరోపించారు.16 టైర్ల లారీల్లో ఎక్కువ టన్నుల బొగ్గు లోడ్ అవుతుందని,దీనివల్ల తమ 12,14 టైర్ల చిన్న బండ్లకు అసలు కిరాయిలు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.లారీలపై నమ్ముకుని జీవిస్తున్న తాము బ్యాంక్ లోన్ వాయిదాలు కట్టలేక,కుటుంబాలను పోషించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నామని,ఈ కాంట్రాక్టర్ల వైఖరి చిన్న లారీ ఓనర్లకు ఉరితాడుగా మారిందని కన్నీటి పర్యంతమయ్యారు.గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే కోయగూడెం గని నుండి నవభారత్,బీపీఎల్ సంస్థలకు కేవలం 12,14 టైర్ల లారీలను మాత్రమే అనుమతించాలి.స్థానిక కార్మికుల,ఓనర్ల పొట్టకొడుతున్న 16 టైర్ల లారీల బొగ్గు రవాణాను వెంటనే రద్దు చేయాలి.లారీ యజమానుల ప్రాణాల మీదకు తెస్తున్న ఈ సమస్యపై సింగరేణి యాజమాన్యం,రవాణా శాఖ మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి స్థానికులకు న్యాయం చేయాలి.

## టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



తుగ్గలి మే 16(వార్తాపత్రిక):-కర్నూల్ పట్టణంలో ప్రముఖ నాయకుడు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ఘనంగా పాల్గొని టీజీ వెంకటేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# వడ్డెర సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తా: గుంజ రేణుక నారాయణ

- వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణకు ఘన సత్కారం
- సంఘ అభివృద్ధికి అందరం ఐక్యంగా పనిచేయాలి : వల్లెపు శివకుమార్





వార్తాపత్రిక, హైదరాబాద్, మే 16: తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గుంజ రేణుక నారాయణను జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూల బొకేలు, శాలువాలతో గుంజ రేణుక నారాయణను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుంజ రేణుక నారాయణ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వడ్డెర యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం, రుణాలు, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వెనుకబడిన వడ్డెర కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డెర సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలపడే విధంగా కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ వడ్డెర సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ అభివృద్ధి కోసం కేవలం పదవులు సరిపోవని, సేవాభావంతో పని చేసినప్పుడే వడ్డెర జాతికి నిజమైన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కుటుంబాలు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు సంఘం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.అత్తాపూర్‌లో ఉన్న జాతీయ వడ్డెర సంఘం కార్యాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర ప్రజలకు సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. యువత సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని సమాజ భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వడ్డెర కుటుంబానికి చేరేలా సంఘ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.వడ్డెర సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత ముందుకు రావాలంటే ఐక్యత ఎంతో అవసరమని, సంఘం కోసం పనిచేసే ప్రతి నాయకుడికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో వడ్డెర సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు, జాతీయ గౌరవ అధ్యక్షుడు లోకనాథం, జాతీయ యువజన అధ్యక్షులు వేముల భరత్, జాతీయ కార్యదర్శి మల్లె కృష్ణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పీట్ల మల్లేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, రాష్ట్ర నాయకురాలు శివమ్మ, రాష్ట్ర కార్యదర్శి, జెరుపటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, కృష్ణ, గోవుల రమేష్, పల్లపు రమేష్, నారాయణ, వడ్డెర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో దిశా సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





వార్త పత్రిక షాద్ నగర్ మే 16:డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇవాళ జరిగిన ఈ మీటింగ్ లో చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి ,శాసన సభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)కిరణ్మయి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. 45 శాఖల పరిధిలో కొనసాగుతున్న కార్యక్రమాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయాలకు అతీతంగా పథకాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పుష్కలంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని డెవలప్మెంట్ సాధించాలని అన్నారు.

# పబ్లిక్ సిటీ కోసమే పాదయాత్ర

రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తాపత్రిక: నిన్న కార్తీక్ రెడ్డి మరియు స్వామి గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వాక్ ఫర్ వాటర్ అనే సబ్జెక్టు మీద కిస్మత్పూర్ వివేకానంద స్టాచ్ నుండి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ స్టాచ్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఈ యొక్క పాదయాత్ర నియోజకవర్గం మీద ఎటువంటి అవగాహన లేని నాయకులు రాజకీయ లబ్ధి గురించి నాలుగేళ్లకు ఒకసారి పబ్లిక్ లోకి వచ్చి ఒక రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేసి అది కూడా కాలనీల వాసులు కాకుండా వాళ్ళ పార్టీకి సంబంధించిన ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులను పిలిపించుకొని ఈ రోడ్ షో నిర్వహించారు పది రోజులకు ఒకసారి వాటర్ ఇవ్వడం లేదని విమర్శించారు అలాగే ఎమ్మెల్యే నాలుగు సార్లు గెలిచారు నాలుగు రోజులు సరిగ్గా వాటర్ ఇవ్వలేదని అన్నారు వారికి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడడం జరుగుతుంది ప్రతి కాలనీలలో మూడు రోజులకు ఒకసారి



మరియు ఓల్డ్ విలేజ్ లలో డే బై డే నీటి సరఫరా చేయడం జరుగుతుంది ఎప్పుడన్నా వాటర్ పైపులు డ్యామేజ్ అయినప్పుడే లేదా వాల్స్ రిపేర్ లేక మోటార్స్ కాలిపోయినప్పుడే ఇతర కరెంటు ఇబ్బందులు ఏమైనా ఏర్పడినప్పుడు ఒకటి లేదా రెండు రోజులు డిలే జరుగుతాయి అంతకు తప్ప వాటర్ ఎప్పటికప్పుడు వచ్చేలా ఎమ్మెల్యే కూడా హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు స్థానిక నాయకులతో కలిపి ఇన్స్ట్రక్షన్ ఇవ్వడం జరిగింది స్థానిక నాయకులకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే గారు చెప్పడం జరుగుతుంది నియోజకవర్గంలో వాటర్ సమస్య రావద్దని 10 ఏళ్ల కిందనే ఎంతో ఫైట్ చేసి నీళ్లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ది ఇక్కడున్న ప్రజలకు అందరికీ తెలుసు స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ ఇబ్బంది ఉన్న సరిదిద్దుకుంటూ ప్రజాసేవ చేస్తున్నారని అందరికీ తెలుసు కాని బీఆర్ఎస్ నాయకుల పబ్లిక్ సిటీ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించొద్దని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ దాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి మాజీ మేయర్ మహేందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ సురేష్ గౌడ్ మాజీ యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంప్ ను పరిశీలిస్తున్న సర్పంచ్
### విద్యార్థులతో పాటు విషయాలు తెలుసుకుంటున్న సర్పంచ్



వార్త పత్రిక షాద్ నగర్ మే 16:ఫరూక్ నగర్ మండలం. గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో నీ నాగర్ల గడ్డ తండా లో ప్రాథమిక పాఠశాల లో సమ్మర్ క్యాంప్ స్పోకెన్ ఇంగ్లీష్ ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే అయితే ఈ రోజు ఉదయం 6 : 00 గంటలకే సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ హాజరై విద్యార్థులతో పాటు తరగతి గది లో కూర్చొని తరగతి గదికి వస్తున్న గిరాయ గుట్ట తండా, నాగార్లగడ్డ తండా విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని అలగే పిల్లలు కూడా బాధ్యత గా సమయ పాలన పాటిస్తున్నారని అలాగే ప్రతి విద్యార్థి యొక్క తల్లితండ్రులు పిల్లలకి సహకరించాలని కోరారు అలాగే సరైన సమయానికి వచ్చి తరగతి గది నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ శివ సార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ శివ సార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువుల మేతకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను ప్రభుత్వం పంపిణీ

**- తుగ్గలి పశు వైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ**

తుగ్గలి మే 16 (వార్త పత్రిక):-తుగ్గలి మండల పరిధిలోని పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పశు గ్రాసాల పెంపకం, పశు గ్రాసాల విత్తనాల సరఫరా ద్వారా కరువు నివారణ చర్యలు.కరువు నివారణ చర్యలలో భాగంగా తుగ్గలి మండల పశువైద్యశాల ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారు పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో అందజేయుచున్నారు. ఇందులో జొన్న మరియు మొక్కజొన్న పశుగ్రాస విత్తనాల వివిధ రకాలును రైతులకు సరఫరా చేయబడును.అలాగే బహువర్షిక పశు



గ్రాసాలు పెంచుకునుటకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వారి ఆర్థిక సహాకారం తో ఒక ఎకరాకు యాభై ఆరువేల రూపాయలు రెండు సంవత్సరాలకు గాను పాడి రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఈ పశుగ్రాస పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక పశుగ్రాస ఉత్పత్తి సాధ్యమవుతుంది. అలాగే పశువులకు పోషకాహార విలువలు గల మేత అందుబాటులో ఉండుట వలన పాల ఉత్పత్తి పెరుగుటకు దోహదపడుతుందని. కరువు పరిస్థితుల్లో పాడి రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. డాక్టర్ బాలకృష్ణ అన్నారుకాబట్టి తుగ్గలి మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, పశు గ్రాసాలు పెంచుకోవాలని , సబ్సిడీ పథకం ద్వారా పశుగ్రాస విత్తనాలను పొందవలసిందిగా పశుసంవర్ధక శాఖ అధికారులు కోరు చున్నారు. అని పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ తెలియజేశారు.

# మహిళ అదృశ్యం

**- జొన్నగిరి ఎస్సై ఎన్,సి.మల్లికార్జున**



తుగ్గలి మే 16(వార్తాపత్రిక):-తుగ్గలి మండలం గుత్తి ఎర్రగుడి గ్రామానికి చెందిన బోయ చెరువు ప్రమీల వయస్సు 20 సంవత్సరములు గత పది రోజుల క్రితం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఉదయం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని ప్రమీల తల్లి సనగండ్ల లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ నందు మహిళా అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జొన్నగిరి ఎస్సై తెలిపినారు.

# సెంట్రింగ్ యూనియన్ నిరవధిక సమ్మె

రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్; వార్తాపత్రిక: శనివారం బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ స్టార్చ్ దగ్గర ఆరంమైసమ్మ డివిజన్ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు 16 తారీకు నుండి నిరవధిక సమ్మె ప్రకటిస్తున్నట్లు, గుత్తేదారులు, సెంట్రింగ్ మేస్త్రీలు, సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని'’రేట్లు పెంచే వరకు'సెంట్రింగ్ పనులు చేసేది లేదని'గంటాపదంగా'సెంట్రింగ్ గుత్తేదారులు'మరియు మేస్త్రిర్లు''పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఆరంమైసమ్మ సెంట్రింగ్ యూనియన్, అసోసియేషన్ సభ్యులు తలారి పెంటయ్య, నరసింహా, గౌస్, అంజన్ రెడ్డి, సత్తయ్య, లక్ష్మారెడ్డి,




రాములు, గుచ్చేదారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో 7 8 9 క్లాసులలో ఒక సబ్జెక్ట్ ఉండాలని మహనీయుని చరిత్ర



ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :చదువు వల్లనే అందరికీ తెలియపరచాలని అంబేద్కర్ అంటే ఎస్సీ ఎస్టీ వర్గాలకే కాదు అన్ని వర్గాల నాయకుడని సమాజం తెలుసుకోవాలి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మేడారం జంపన్నవాయి కొత్తూరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జల నవీన్

## వి.ఐ.పి హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ తరపున మాజీ హైకోర్టు న్యాయమూర్తి డా. జస్టిస్ జి. చంద్రయ్య గారి మరణవార్త పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాము



న్యూఢిల్లీ:న్యాయానికి అంకితభావంతో సేవల ందించిన మహనీయుడు, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేసిన గొప్ప వ్యక్తిత్వం డా. జస్టిస్ చంద్రయ్య గారి సేవలు చిరస్మ రణీయంగా నిలిచిపోతాయి. తన నిష్పాక్షికత, న్యాయప రమైన విలువలు, వినయం మరియు సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధత అనేక మందికి స్ఫూర్తిదాయకం.

**అంత్యక్రియల వివరాలు:**
దర్శనం: నంది హిల్స్ నివాసం, జూబ్లీ హిల్స్ (రేపు ఉదయం 10:00 గంటల వరకు) అంత్యక్రియలు: ఆదివారం, మే 17, 2026 ఉదయం 11:00 గంటలకు, మహాప్రస్థానం, ఫిల్మ్ నగర్.వారి కుటుంబ సభ్యులకు, న్యాయవాదుల సమాజానికి వి.ఐ.పీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తున్నాము. వి.ఐ.పీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ఁ టీమ్.

## ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి


**-కెమిస్ట్ ఁ డ్రగ్గిస్ట్ భద్రాచలం**
**-భద్రాచలం లో బంద్ కరపత్రాల ఆవిష్కరణ**




వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ : రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ డిమాండ్ చేశారు
శనివారం స్థానిక జీయర్ మఠం లో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు.కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి నా

## బైక్ పై కూర్చున్న మహిళ చీర కొంగు వెనుక వీల్ కు చుట్టుకోవడం తో మృతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 16 : బైక్ పై వెనక కూర్చుని ప్రయాణిస్తున్న మహిళ తన చీర కొంగు ద్విచక్ర వాహనం వెనుక చక్రానికి చుట్టుకొన్న ప్రమాదంలో మృతి చెందిన సంఘటన షేక్ పేట్ - నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బానోత్ సంతోష్ తండ్రి బానోత్ మార్సింగ్ 33 ఉద్యోగం సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ ఓయూ కాలనీ షేక్పేట్ స్వస్థలం ఊగల్ బాలాజీ తండా రాయపర్తి జిల్లా వరంగల్, తన తల్లి బానోత్ ధర్మిని, భర్త మాన్సింగ్ (56) గృహిణి, హిందువులతో కలిసి ద్విచక్ర వాహనం టి జి 24 ఏ 0502 5 షేక్పేట్ నుంచి ఖానాపూర్ కీర్తి మసాలా హోటల్కు టీ తాగి వస్తుండగా ఖానాపూర్ చెక్ పోస్ట్ సమీపంలో వస్తుండగా ఆమె ధరించిన చీర ద్విచక్ర వాహనం వెనుక చక్రానికి చుట్టుకోవడంతో కింద పడిపోయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం గచ్చిబౌలి లో ని కాంటినెంటల్ హాస్పిటల్ కి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలపడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వాక్ ఫర్ వాటర్ లో భాగంగా నర్సింగ్లో పాదయాత్ర.. నార్సింగ్ పాదయాత్ర పటోళ్ల కార్తిక్ రెడ్డి,



రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తా పత్రిక : వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం పాదయాత్ర నార్సింగ్ అయ్యప్ప స్వామి టెంపుల్ చౌరస్తా నుండి"నార్సింగ్ మార్కెట్ వరకు, పాదయాత్ర నిర్వహించారు"నార్సింగ్ ప్రజల నీటీ కష్టాల గురించి కార్తీక్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు" వాక్ ఫర్ వాటర్ పాదయాత్రలో' గండిపేట్, మంచిరేవుల,నార్సింగ్, సంబంధించిన మహిళలు'పెద్ద ఎత్తున పాల్గొని'నీటి కష్టాలు ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డికి వివరించారు"కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ"ప్రజా ప్రభుత్వం 'అనే మాటనే కానీ'ప్రజాసమస్యలు గాలికి వదిలేసి కనీసం ప్రజలకు నీళ్లు అందించే సోఈల"దన్నారు' 'నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రకాష్ గౌడ్ నాలుగు రోజులు నీళ్లు అందించలేని దౌర్భాగ్యంలో నర్సింగ్ ప్రజలు ఉండటం దురదృష్టకరమణి మండి పడ్డారు, ఈ కార్యక్రమంలో నార్సింగ్ భారత రాష్ట్ర సమితి ప్రెసిడెంట్, విష్ణువర్ధన్ రెడ్డి, బండ్లగూడ, మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్"నాయకులు, మందా రవీందర్ రెడ్డి"తలారి పాండు" గండిపేట్, మంచిరేవుల కు సంబంధించిన భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు"మహిళలు

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్



రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తాపత్రిక: కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడంతో నీరు పేద మధ్యతరగతి ప్రజలపై పెనుబారం పడుతుందనిసిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ అన్నారు ముడి చమురు ధరలు తగ్గిన దేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం భారీ పనులతో ప్రజలను దోచుకుంటుందని అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదల నిత్యవసర వస్తువుల ధర లు అమాంతం పెరిగి సామాన్యులు రైతులు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రూ రవాణా చార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతుందని మల్లేష్ అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంఖాన్ని తగ్గించి పెట్రోల్ డీజిల్ ధరలను నియంత్రించాలని ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ గండిపేట్ మండల కార్యవర్గ సభ్యులు ఎం శంకరయ్య అంజి రమేష్ రవి లక్ష్మణ్ సిపిఐ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## శంషాబాద్ లో ఎస్ ఎస్ సి టాపర్లకు ఘన సన్మానం

- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేత
- విద్యార్థులూ..కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు మీదే
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 16 : విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు మీదేనని రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఈ ఏడాది (2026) పదో తరగతి పరీక్షల్లో టాపర్లు గా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే స్వయంగా శాలువా కప్పి ప్రతిభ, ప్రశంస పత్రాలు, ప్రత్యేక మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడి చదివి మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో పాఠశాలల పేరు నిలబెట్టారని, ఈ మెడల్స్, సర్టిఫికెట్లు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ఊతనిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో తమ ప్రతిభ, పాటవలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే చరవ ఇదే పట్టుదల తో విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించి ఉన్నత స్థానం చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మున్ని, శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, మోహన్ రావు, గోపాల్, బాలస్వామి, కృష్ణయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బాల్ రెడ్డి, బాలరాజ్, వీర మల్లేష్, భాస్కర్, నాను, వెంకటయ్య, కృష్ణయ్యలతోపాటు, మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరలు అదుపు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం పాలిస్తున్నది

- మోడీ హాయంలో కార్పొరేట్లు పెట్టుబడిదారులు లాభాలు అర్జిస్తున్నారు
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య




వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 16 : ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని కార్పొరేట్ దోపిడిదారులకు అనుకూలంగా ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ నాయకుడు పాలమాకుల జంగయ్య అన్నారు.
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయల చొప్పున ధరలు పెరిగాయని ఈ ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని జంగయ్య విమర్శించారు. శనివారం నాడు పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు.ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి ఆయన మాట్లాడారు.
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ.ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఇచ్చారు.ఏ ఒక్క హామీ అమలు చేయలేదని పర్వతాలు మండిపడ్డారు.అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి కే చందు యాదవ్.నాయకులు చంటి శ్రీనివాస్ నారాయణ రఘు మధు శ్రీను అనిత తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శిల్పాలకు కాపలాగా 3 శ్వేత నాగులు వాటిని తొలగించిన కాసేపటికే ఊహించని సీన్

- ములుగు జిల్లాలోని జాతీయ సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పరిధిలో ఒక విచిత్రమైన, కలకలం రేపే ఘటన వెలుగుచూసింది.




ములుగు జిల్లా(ప్రతినిధి) వార్త పత్రిక :యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణ పనుల వేళ కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయ శిలలతో పాటు, వాటి కింద నుండి ఏకంగా మూడు శ్వేత నాగులు బుసలు కొడుతూ బయటకు రావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనతో భయాందోళనకు గురైన సిబ్బంది పనులను తాత్కాలికంగా నిలిపివేశారు వివరాల్లోకి వెళ్తే సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ రూ. 24 కోట్ల వ్యయంతో, 8.4 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే, ఈ పనులు ప్రారంభమైనప్పటి నుంచీ ఈ ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి ఆలయాల ఆనవాళ్లు, చారిత్రక అవశేషాలు బయటపడుతూనే ఉన్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ, నిర్మాణ సంస్థ జేసీబీల సహాయంతో ఆ శిలలను తొలగిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తోంది.
ఈ క్రమంలోనే జేసీబీతో ప్రహరీ గోడ కోసం కందకాలు తవ్వుతుండగా కొన్ని భారీ రాళ్లు అడ్డువచ్చాయి. సాధారణ రాళ్లే అనుకుని జేసీబీ ఆపరేటర్ వాటిని తొలగించేందుకు ప్రయత్నించగా అవి పురాతన ఆలయ నిర్మాణానికి ఉపయోగించిన రాతి శిలలని తేలింది. వాటిని కదిలించే క్రమంలో ఒక్కసారిగా మూడు శ్వేతనాగులు పడగవిప్పి బుసలు కొడుతూ బయటకు వచ్చాయి. అయితే శిలలను తొలగించే క్రమంలో జేసీబీ బకెట్ తగలడంతో ఒక శ్వేతనాగు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన రెండు పాములు భీకరంగా బుసలు కొట్టడంతో భయపడిపోయిన జేసీబీ డ్రైవర్, అక్కడి సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు.
ఇక ఈ ఘటన జరిగిన కొద్దిసేపటి తర్వాత కోలుకున్న ఆపరేటర్ తిరిగి వచ్చి జేసీబీ స్టార్ట్ చేసి పనులు ప్రారంభించడానికి ప్రయత్నించాడు. కానీ, అంతవరకు బాగానే ఉన్న జేసీబీ ఒక్కసారిగా మొరాయించడం స్టార్ట్ చేసింది. ఎంత ప్రయత్నించినా వాహనం స్టార్ట్ కాకపోవడంతో అక్కడ ఏదో దైవిక శక్తి ఉందనే ప్రచారం ఊపందుకుంది. దైవ సంకల్పం వల్లే ఇలా జరిగిందని భావించిన కాంట్రాక్టర్, సిబ్బంది ప్రహరీ గోడ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.
తవ్వకాల్లో బయటపడ్డ శిలల ఆకృతిని బట్టి ఇక్కడ కాకతీయుల నాటి పురాతన ఆలయం ఉండేదని స్పష్టమవుతోంది. అంతటి ప్రాచీన శిలల కింద శ్వేతనాగులు కాపలాగా ఉండటం, జేసీబీ మొరాయించడంతో ఈ ప్రాంతంలో ఏదో రహస్యం దాగి ఉందంటూ స్థానికులు తీవ్ర భయాందోళనలు, ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక పరిశోధకులు దీనిపై స్పందించాల్సి ఉంది.

## నాలుగు సార్లు గెలిచినా నాలుగు రోజులు నీళ్లివ్వలేరా

- రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తాపత్రిక: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై దీ=ూ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి ధ్వజం
- నార్సింగిలో మహిళలతో కలిసి 'వాక్ ఫర్ వాటర్' భారీ పాదయాత్ర
- రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి విమర్శలు
- సమస్యలు పరిష్కారం కావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి





రాజేంద్రనగర్ : నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాష్ గౌడ్, ప్రజలకు నాలుగు రోజులు కూడా సక్రమంగా మంచినీరు ఇవ్వలేకపోతున్నారని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గంలో నెలకొన్న తీవ్ర మంచినీటి సమస్యపై ఆయన 'వాక్ ఫర్ వాటర్' పేరిట చేపట్టిన మూడు రోజుల పోరాటం శరవేగంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నార్సింగి చౌరస్తా నుండి వాటర్ వర్క్స్ ఆఫీస్ వరకు మహిళలతో కలిసి భారీ పాదయాత్ర నిర్వహించారు.
ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు కార్తీక్ రెడ్డిని కలిసి, తాము ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను వివరిస్తూ వినతి పత్రాలను అందజేశారు.ట్యాంకర్ల రాజ్యమే నీటి ఎద్దడికి నిదర్శనంపాదయాత్ర అనంతరం జరిగిన బహిరంగ సమావేశంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, మంచినీటి సరఫరాపై స్థానిక ఎమ్మెల్యేకు కనీస అవగాహన లేకపోవడం వల్లే ప్రజలకు ఈ కష్టాలు వచ్చాయన్నారు. నియోజకవర్గంలో సరిపడా నీటిని అందిస్తున్నామని అధికారులు చెప్పడం వివేకశూన్యమని మండపడ్డారు. పాదయాత్ర పొడవునా కనిపిస్తున్న వాటర్ ట్యాంకర్లే ఇక్కడి నీటి ఎద్దడికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు.
"మేము మంచినీటి సమస్యపై పోరాటం ప్రారంభిస్తున్నామని తెలిసి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆఘమేఘాలపై అధికారులతో చర్చలు జరిపారు. ఇప్పటివరకు ఆయనకు ప్రజల సమస్యలు గుర్తుకు రాలేదా? రెండు, మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుంటే అధికారులు ఎవరి కోసం పని చేస్తున్నట్లు?" అని కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు.కోకాపేట్‌లో భూములు అమ్ముకుని ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని పొందు తున్నప్పటికీ, స్థానికులకు నీళ్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులు పాత బకాయిలు కట్టాలంటూ స్థానిక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారే తప్ప, నీళ్లు మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు.
బీఆర్ఎస్ ప్రధాన డిమాండ్లు:లి రోజు విడిచి రోజు నీటి సరఫరా: ప్రజలకు రోజు విడిచి రోజు తప్పనిసరిగా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయాలి.బిల్లుల మాఫీ: నియోజకవర్గంలో మంచినీటి నల్లా బిల్లులను వెంటనే మాఫీ చేయాలి.జంట జలాశయాల నీరు: రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జంట జలాశయాల నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్‌కు ఏది కావాలన్నా గండిపేట మండలంపైనే ఆధారపడతారని, ఇక్కడి భూములు అమ్ముకుంటూ, టాక్సులు పెంచుతూ నీటి సమస్యను మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయ మన్నారు.సమస్యలు పోవాలంటే కేసీఆర్ రావాలి:రాష్ట్రంలో ప్రజలు సమస్యల నుంచి గట్టెక్కాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను సాధించి చూపించిన ఘనత కేసీఆర్‌దేనని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు మళ్లీ 'సారు ఒక్కసారి రావాలి' అని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. హాజరైన ముఖ్య నాయకులు:ఈ 'వాక్ ఫర్ వాటర్' కార్యక్ర మంలో దాదాపు 300 మందికి పైగా స్థానిక మహిళలు, ప్రజలతో పాటు నర్సింగ్ సర్కిల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్, మైనార్టీ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, డాక్టర్ సాబ్, ఆనంద్, ఫారుక్, వృధాచార్యులు నరసింహ నిజాముద్దీన్ చిరంజీవి మల్లేష్ శ్రీకాంత్ రెడ్డి, రవి యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, క్రాంతి, వినోద్, మైపాల్, నరసింహ రాజు, సంతోష్ ఆంజనేయులు, జంగయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ - స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా

**హైదరాబాద్ :**తెలంగాణలో సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. పరారీలో ఉన్న బండి భగీరథ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అతను దేశం దాటి పోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా బంధువులు, స్నేహితుల ఇళ్లపై పోలీసులు నిఘా పెట్టారు. భగీరథ్ కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. బంజారాహిల్స్‌లోని అతని తండ్రి నివాసానికి వెళ్లిన ఓ బృందం గంటఎ ాటు తనిఖీలు చేసింది. అనంతరం అక్కడి నుంచి పోలీసులు వెళ్లిపోయారు. జూబ్లీహిల్స్, బంజా రాహిల్స్‌లోని సన్నిహితులు బంధువుల ఇళ్లల్లో మరో మూడు బృందాలు నిఘా పెట్టాయి. వీటితో పాటు కరీంనగర్‌లో మరో బృందం గాలిస్తోంది. ఉదయం నుంచి బండి భగీరథ్ లొంగిపోతారని ప్రచారం



సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడవద్దనే కోణంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో తీవ్రంగా పరిగణిస్తోంది. మరోరోజు విచారణ కు వస్తా : ఈనెల 12 న బండి భగీరథ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అదే రోజు పేట్ బషీరాబాద్ పోలీసు లు బుధవారం స్టేషన్‌కు రావాలని నోటీసులు జారీచేశారు. వీటికి బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. తరువాత మరోసారి విచారణకు హాజరవుతానని పేట్ బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. విచారణకు పూర్తిగా సహకరి స్తామని మెయిల్?లో వెల్లడించారు. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేము : పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు విచారణ చేపట్టారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం బాలిక వాంగ్మూలం పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. పారిపోవడం సరైన పద్ధతి కాదు : మరోవైపు ఇదే కేసు గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాతుతూ, బండి సంజయ్? తీరు నైతికంగా సరైనది కాదని పేర్కొన్నారు. నేరారోపణలు వచ్చేసరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరైన పద్ధతి కాదని వెల్లడించారు. త్వరగా అతడిని అప్పగించాలని కోరారు. ఈ పరిణామాల తరువాత పోలీసులు ఇవాళ బండి భగీరథ్‌పై లుక్ ఔట్ నోటీసులు జారీచేశారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



**వార్త ప్రతిక :-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో పలుస స్వప్న సంపత్, వార్డు సభ్యులు పల్స పద్మ వెంకన్నలు నూతన ఇంటి గృహప్రవేశానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను ఆహ్వానించగా వారి ఆప్యాయత అనురాగాల ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశానికి హాజరై వారి కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంపన్నులై సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,వార్డు సభ్యులు సంపత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి సారంగం,విద్యా కమిటీ చైర్మన్ తండ శ్రీనివాస్, బట్టు వీరస్వామి, చింతకాయల వీరభద్రం, బండారు వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల మీదకు తెచ్చిన ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం



**సిద్దిపేట, మే 16:** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది. గత నెల(ఏప్రిల్) 14న రామాయంపేటకు చెందిన నందిని డెలివరీ కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆపరేషన్ చేసిన తర్వాత బ్లీడింగ్ ఎక్కువ అవుతోందని డాక్టర్ సింధూరి కాటన్ పెట్టారు. అయితే కాటన్ తొలగించేందుకు మళ్లీ రావాల్సి ఉంటుందని పేషెంట్‌కు చెప్పడం మర్చిపోయారు డాక్టర్. దీంతో నెల రోజులుగా నందిని శరీరంలో కాటన్ అలాగే ఉండిపోవడంతో ఇన్ఫెక్షన్‌తో ఆమె అనారోగ్యానికి గురైంది.రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో నందిని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లింది. దీంతో ప్రభుత్వ డాక్టర్ చేసిన నిర్వాకం బయటపడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చిందని ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ తేల్చి చెప్పారు. దీంతో నందిని కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి వెళ్లిన నందిని కుటుంబసభ్యులు, బంధువులు.. వైద్యుల నిర్లక్ష్యంపై నిలదీస్తూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల తీరుపై బాధితులు, పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

**హైదరాబాద్ :**ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు. అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం : ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై



31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు. వెబ్‌సై ట్ ద్వారా ఎన్యుమరేషన్ : బీఎల్ వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యు మరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈ వో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నా రు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్ ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకు నే అవకాశం ఉందని, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నా రు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరిం చి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు."వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మట్నదలవుతుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తాం. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ఒకటి పూర్తి చేసి మళ్లీ మాకు ఇవ్వాలి. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు. అభ్యం తరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం"


# ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్ క్రికెట్ అభిమానలకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్ :**హైదరాబాద్ వేదికగా జరగబోయే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్‌ను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 22న జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య పోరుకు నగరంలో ఊహించని డిమాండ్ ఏర్పడింది. విరాట్ కోహ్లీ, అభిషేక్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ ఆటగాళ్ల మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనే అభిమానుల ఉత్సాహాన్ని ఆసరాగా చేసుకుని.. సైబర్ కేటుగాళ్లు నకిలీ యాప్‌లు, మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి తెరలేపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ క్రికెట్ ప్రియులకు హెచ్చరికలు జారీ చేస్తూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఫేస్‌బుక్, ఎక్స్ , ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక



ఆకర్షణీయమైన ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. ఐపీఎల్ అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను అచ్చం పోలిన రంగులు, లోగోలు, డిజైన్లతో కూడిన నకిలీ యాప్‌లు, క్లోన్ వెబ్‌సైట్లను ఈ కేటుగాళ్లు సృష్టించారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అనధికారిక ఏపీకే ఫైల్స్ ద్వారా వీటిని డౌన్‌లోడ్ చేసుకునేలా లింకులు పంపుతున్నారు. కేవలం నిమిషాల వ్యవధిలోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చునని పైగా తక్కువ ధరకే ప్రీమియం స్టాండ్ టికెట్లు ఇస్తామ ంటూ భారీ ఆఫర్లతో అమాయక క్రికెట్ ప్రియులను ఊరిస్తు న్నారు. ఈ నేపథ్యంలో సీపీ సజ్జనార్ తన అధికారిక ట్విట్టర్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ఉన్న అసలు రంగును బయటపె డుతూ హెచ్చరికలు జారీ చేశారు. 'ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగచేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమి స్తున్నా యి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తు న్నారు. అచ్చం అసలు యాప్‌ను తలపించేలా ఉన్న ఈ నకిలీ లింకులను క్లిక్ చేసి టికెట్లు బుక్ చేసుకుంటే మీ సొమ్ము గల్లంతవ్వడం ఖాయం. పేమెంట్ చేసిన తర్వాత టికెట్లు రాకపోగా.. మీ బ్యాంకింగ్ వివరాలు కూడా సైబర్ నేరగాళ్ల పరమయ్యే ప్రమాదం ఉంది. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్‌లు, వెబ్‌సైట్స్ పట్ల నిఘా ఉంచాం. ఎవరైనా ఇటువంటి ఫేక్ యాప్స్ లేదా వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. మీ కష్టార్జితాన్ని కేటుగాళ్ల పాలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని క్రికెట్ ప్రియులకు విజ్ఞప్తి చేస్తున్నాం.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు. మ్యాచ్ చూడాలనే మితిమీరిన ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను, బ్లాక్ మార్కెట్ టికెట్ల ప్రకటనలను నమ్మి ఎవరూ మోసపోవద్దని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఫేక్ యాప్స్, అనుమానాస్పద వాట్సాప్ ఫార్వర్డ్ మెసేజ్‌లు లేదా నకిలీ వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 1930 నంబర్ ద్వారా లేదా స్థానిక సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణం.. వృద్ధుల దారుణ హత్య..



**రంగారెడ్డి:** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు. వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫైనాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల గాలింపు చర్యలు చేపట్టారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అనంతగిరి, మే 16 :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ.. ఒక్క దోమ అనేక ప్రమాదాలు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏడీస్ ఈజిప్ట్ దోమ వల్ల వ్యాధి వస్తుందన్నారు. మన ఇంటి లోపల




ఉండే పూల కుండీలు, కూలర్లు, మంచినీటి తొట్లు, కొబ్బరి బోండాలు, నిల్వ ఉన్న మంచి నీటి పరిసరాలలో స్థావరం ఏర్పాటు చేసుకుని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. కావునా ఇంటి పరిసరాలలో వారానికి ఒకసారి నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించాలని సూచించారు. ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ఉపేందర్, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టకాలంలో చేయూతగా నిలిచిన సమ్మిగౌడ్ ఫౌండేషన్

- నాగేంద్ర చారి కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ.
- అందుబాటులో లేకపోయినా అండగా నిలిచిన సేవాభావం.
- ఉప్పరపల్లి గ్రామంలో మానవత్వాన్ని చాటిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు

**వార్త ప్రతిక :-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలుసుకొని పరమార్శించిన సమ్మిగౌడ్ కి ఆ మరుసటి రోజు ధనమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి త స్థానిక వార్డు సభ్యులు పద్మవెంకన్న, తండ సంపత్ లు మరియు ఫౌండేషన్ సభ్యులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ కి విషయం తెలియజేయజేసి కొంత సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ 75 కిలోల బియ్యాన్ని వారి ఫౌండేషన్ అనుచరులతో స్థానిక గ్రామ వార్డు సభ్యులు, పెద్దల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ. సమస్యల సమయంలో తోడు నిలిచే వారే నిజమైన మనుషులు"



అని సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కుటుంబానికి సమ్మిగౌడ్ ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాగేంద్ర చారి తో పాటు ఆమె కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలకు ఫౌండేషన్ సభ్యులు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్,9వ వార్డ్ సభ్యులు తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్,తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల




అమరావతి: ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించా రు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్సైట్ లో అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చ ని సూచించారు. ర్యాంక్ కార్డు ను ఇలా డౌన్లోడ్ చేసుకోండి. అధికారిక పోర్టల్ ను సందర్శించాలి. హోమ్పే జీలో కనిపించే డౌన్లోడ్ ర్యాంక్ కార్డ్పై క్లిక్ చేయాలి. మీ లాగిన్ వివరాలైన రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్ లను ఎంటర్ చేయాలి. సబ్మిట్ బటన్ను క్లిక్ చేయాలి. మీ ర్యాంక్ కార్డ్ స్క్రీన్పై కనిపిస్తుంది. దానిని డౌన్లోడ్ చేసుకొని భవి ష్యత్తు కోసం ప్రింట్ తీసుకోని పెట్టుకోండి.

## క్రీడా విధానంలో మార్పులు - ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందాలంటే అర్హత పరీక్ష తప్పనిసరి

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడా విధానానికి (2024-29) కీలక సవరణలు చేస్తూ, దానికి సంబంధించిన మార్గదర్శకాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశా రు. తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వ ఉద్యో గాలలో 3 శాతం క్రీడా కోటా రిజర్వే షన్ను పొందాలంటే క్రీడాకారులు సంబంధిత నియా మక సంస్థ నిర్వహించే పరీక్షకు హాజరై అర్హత మార్కులు (పాస్) తప్పనిసరిగా సాధించాలి. ఈ రిజర్వేషన్ కేవలం మెరిట్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది. మార్గదర్శకాలు ఈ కింది విధంగా ఉన్నాయి. క్రీడాకారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్లో




స్థానిక హోదాను కలిగి ఉండాలి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి ఉండాలి. గుర్తింపు పొం దిన 65 క్రీడా విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు మాత్రమే ఈ రిజర్వేషన్కు అర్హులు. క్రీడా విభాగాలను , 'దీ' ప్రాధాన్యతా స్థాయిల ఆధారంగా వర్గీకరించా రు. కేటగిరీ 'ఎ'లో బ్యాడ్మింటన్, చెస్, ఆర్చరీ, టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, సైక్లింగ్, ఫుట్బాల్తో సహా 36 క్రీడలు ఉండగా, కేటగిరీ 'బి'లో క్రికెట్, బాడీబిల్డింగ్, కరాటే, నెట్బాల్ ఉన్నాయి. క్రీడాకారులు సంబంధిత ఉద్యోగ స్థానానికి నిర్దేశించిన నిర్దిష్ట విద్యా , సాంకేతిక అర్హతలను కలిగి ఉండాలి. వయో అర్హతను 10వ తరగతి లేదా జదీూజు బోర్డు జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ధారిస్తారు. అభ్యర్థులు తమ క్రీడా విజయాలను నిర్దేశిత వెబ్సైట్లో నమోదు చేసుకోవాలి. ఒలింపిక్స్, పారాలింపి క్స్, గ్రాండ్ స్లామ్స్ , ప్రపంచ ఛాంపియన్ షిప్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఆ తర్వాత ఆసియా, కామన్వెల్త్ , జాతీయ క్రీడల తో పాటు ఖేలో ఇండియా గేమ్స్కు ప్రాధాన్యత ఇవ్వనుంది. వ్యక్తిగత ఈవెంట్లలో పాల్గొనేవారు, ఉన్నత స్థాయి టోర్నమెంట్లలో గెలుచుకున్న పతకాలతో పాటు, దిగువ స్థాయి టోర్నమెం ట్లలో గెలుచుకున్న పతకాలకు సంబంధించిన వివరాలను కూడా సమర్పిం చాలి. పర్యవేక్ష ణలో ఒక స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల సర్టిఫికే ట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తుం ది. క్రీడాకారులు సమర్పిం చిన సర్టిఫికెట్లు నకిలీవని తేలితే, వారిని ఉద్యోగం నుంచి తొలగించి, వారిపై క్రిమినల్ విచారణ ప్రారంభించింది.

## అత్యాచార ఆరోపణల కేసు - సీఐ చిన్నమల్లయ్య బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు

అమరావతి: అత్యాచార ఆరోపణల కేసులో నిందితుడిగా ఉన్న సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముందస్తు బెయిలు మం జూరు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసి న పిటిషన్ను హైకోర్టు తిరస్కరించింది. నేరారో పణల తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటే ఇది ముందస్తు బెయిలు ఇచ్చే విధమైన కేసు కాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మెడమల్లి బాలాజీ ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ తీర్పు ప్రతి శుక్రవారం అందుబాటులోకి వచ్చింది. దర్యాప్తులో జోక్యం చేసుకునే అవకాశం : సీఐ హోదాను ఉపయోగించుకొని నిందితుడు దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశముందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా కేసు దర్యాప్తులో సాక్షులను ప్రభావితం చేయడం లేదా విచారణను మళ్లించే పరిస్థితులు తలెత్తవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. అందువల్ల ముందస్తు బెయిలు మంజూరు చేయడం సమం




జసం కాదని స్పష్టం చేశారు. బాధిత మహిళ ఆరోపణలు కీలకం : ఈ కేసులో బాధిత మహిళ కోర్టు ముందు కీలక వివరాలు ఉంచినట్లు తీర్పులో పేర్కొన్నారు. సీఐ తనయుడు తన ఫోన్కు సందేశాలు పంపి కేసులు పెడతామని బెదిరించాడని ఆమె కోర్టుకు వివరించినట్లు న్యాయమూర్తి గుర్తు చేశారు. ఈ అంశాలు కూడా బెయిలు పిటిషన్ తిరస్కరణకు కారణమైనట్లు తీర్పులో వెల్లడిం చారు. పోలీసు లకు హైకోర్టు సూచనలు : తీర్పులో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా దర్యాప్తు కొనసా గించవచ్చని పోలీసులకు హైకోర్టు సూచిం చింది. విచారణను నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో చట్టపర మైన ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని కూడా సూచనలు ఇచ్చింది. కేసు నేపథ్యం : వీఆర్లో ఉన్న సీఐ బి. చిన్నమల్లయ్య తనపై అత్యాచారానికి పాల్పడ్డారని పల్నాడు జిల్లాకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా వినుకొండ పోలీసులు ఈ ఏడాది ఏప్రిల్ 29వ తేదీన సీఐ చిన్నమల్లయ్యపై కేసు నమోదు చేశారు. అనంతరం అరెస్టు భయంతో చిన్నమల్లయ్య హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. గురువారం ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. అనంతరం హైకోర్టు పిటిషన్ను కొట్టివేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. కర్నూలు ట్రాఫిక్ హరిప్ర సాద్ సస్పెండ్ : మరో ఘటనలో కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్సై హరిప్రసాద్?ను సర్వీసు నుంచి తొలగిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన హరిప్రసాద్ 2012 బ్యాచ్కు చెందిన అధికారి. నంద్యాల జిల్లాలో ఎక్కువ కాలం పనిచేసిన ఈయనకు వివాదాస్ప ద పోలీసు అధికారిగా పేరుంది. గతంలో ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న సమయంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్?ను డబ్బు కోసం వేధించడంతో అతడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్యకు యత్నించా డు. ఈ వీడియోను విద్యాశాఖ మంత్రి లోకేశ్కు పంపారు. దీనిని తీవ్రంగా పరిగణించిన డీజీపీ హరిప్రసాద్ను సస్పెండ్ చేయాలని ఆదేశిం చారు. డీఐజీ ఆయన్ను సస్పెండ్ చేశారు.

## ప్రధాని పిలుపుతోనే ఆన్లైన్లో టీడీపీ మహానాడు

కృష్ణాజిల్లా, మే 16: పొదుపు చర్యలు పాటించా లంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం




లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## కాకినాడ ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

అమరావతి: కాకినాడ రూరల్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెంద డం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని



ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు.

## సైబర్ నేరాలను దీటుగా ఎదుర్కొనేందుకు ఏపీ సైబర్ గార్డ్

అమరావతి: రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ఏపీ పోలీసుశాఖ "ఏపీ సైబర్ గార్డ్" పేరిట సరికొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది. దీని అమలుపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, రేంజ్ల డీఐజీలు, ఐజీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం ఓచి దిశానిర్దేశం చేశారు. ప్రణాళిక లోని ప్రధానాంశాలు:గోల్డెన్ అవర్: సైబర్ నేరానికి గురైన బాధితులు 1930 హెల్ప్లైన్ నంబర్కు ఫిర్యాదు చేసిన తొలి 30 నిమిషాలు అత్యంత కీలకం. ఈలోగా పోలీసులు వేగంగా స్పందిస్తే పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయితప్పనిసరి లియన్ మార్కింగ్: బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే, సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాల్లోకి సొమ్ము జమ కాకుండా తాత్కాలికంగా నిలిపివేసేలా (హోల్డ్ చేసేలా) బ్యాంకుల్లో 30 నిమిషాల పాటు లియన్ మార్కింగ్ను తప్పనిసరి చేస్తున్నారు. 6 అంశాల వ్యూహం: ఈ మొత్తం "ఏపీ సైబర్ గార్డ్" వ్యవస్థ ఆరు ప్రధాన వ్యూహా




త్మక అంశాల సమ్మిళితంగా పనిచేస్తుందని డీజీపీ హరీష్కుమార్ గుప్తా స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తి, దుష్ప్రచారం, అసభ్యదాడి, వ్యక్తిత్వ హననం, విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి కార్యకలాపాలలో పాల్గొంటూ, ప్రభుత్వా న్ని లక్ష్యంగా చేసుకుంటున్న వ్యక్తులు, ఖాతాలు, గ్రూపులను గుర్తించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు స్టేషన్ స్థాయి వరకూ డీప్? ఇంటెలిజెన్స్ మ్యాపింగ్ ఎక్సర్?సైజ్, సమగ్ర సైబర్ స్వీప్ చేపట్టాలని డీజీపీ హరీష్?కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, రేంజ్ల ఐజీలు, డీఐజీలును ఆదేశించారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో దుష్ప్రచాం ానికి పాల్పడుతున్న వారికి గతంలో ఏమైనా నేర చరిత్ర ఉందా అనే దానిపై లోతుగా పరిశీలి ంచాలిని ఆయన అధికారులను సూచించారు. ప్రస్తుతం ఉన్న క్రిమినల్ ఇంటెలి జెన్స్ వ్యవస్థతో పాటు రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, మత ఘర్షణలు, వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన చరిత్ర, జైలు నుంచి విడుదలైన వ్యక్తుల వివరాలు, సైబర్ నేరాల రికార్డులు, బైండ్ ఓవర్ రికార్డుల్లో వీరి పేర్లు ఉన్నాయా? లేదా? ధ్రువీకరించుకోవాలని అధికారులకు నిర్దేశించారు. డివైజ్ సిగ్నేచర్లు, రిపీట్ ఐటీ ప్యాటర్న్లు, సిమ్ లింకేజీ విశ్లేషణ, ఫైనాన్షియల్ లింకేజి విశ్లేషణ వంటివి చేయాలిని డీజీపీ హరీష్?కుమార్ అన్నారు. ప్రధానాంశాలివి: రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సంస్థలు, పరిపాలన యంత్రాంగాన్ని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా వేదికగా వ్యవస్థీకృతంగా అసభ్యకర దాడి, దుష్ప్రచారం జరుగుతున్నాయి. వీటిని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంస్థల సమగ్రతను దెబ్బ తీసే, విద్వేషాలు రెచ్చగొట్టే నేరాలుగా పరిగణించాలి. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బీఎన్?ఎస్ సెక్షన్లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు, సైబర్ విభాగాలు, స్పెషల్ బ్రాంచ్ యూనిట్లు, జిల్లా క్రైమ్ బృందాలు, టెక్నికల్ సర్వైలెన్స్ బృందాలు, ఎస్హెచ్వో స్థాయి ఇంటెలిజెన్స్ నెట్వర్క్లు సమన్వయంతో పనిచేసి, ఇలాంటి నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి.

## పీఎం, సీఎం ఆదేశాలతో ఇంధన పొదుపుపై ప్రత్యేక ఫోకస్

అమరావతి, మే 16: ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్ను తయారుచేసుకుని వినియోగించుకోవాలని సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6 లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్యఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రధాని దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు పెడితే.. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముందుకువెళ్తున్నారని మంత్రి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యమ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు



మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగానే తమ ప్రొటో కాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు. ప్రధా నమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో సీఎం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలిగిన స్థాయికి వచ్చామన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సలహాలు, సూచనల మేరకు క్లీన్ ఎనర్జీ ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## ఢిల్లీ వీధుల్లో 'సైకిల్ ఎంపీ' సందడి.. కలిశెట్టి దార్శనికతకు నెటిజన్ల సలామ్!

ఢిల్లీ, మే 16: దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను గుర్తించి ప్రధాని నరేంద్ర మోదీ ఇంధనం పొదుపు చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. ప్రధాని పిలుపు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అలానే పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఇంధన పొదుపు పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేరు సోషల్ మీడియాలో మార్మోగుతోంది. ఇంధన పొదుపు గురించి మోదీ చెప్పక ముందే అప్పలనాయుడు గతంలోనే ఈ ఆచరణను జీవితంలో భాగం చేసుకున్నారు. దీంతో ఈయన 'సైకిల్ ఎంపీ'గా ఇప్పుడు ట్రెండింగ్లో నిలిచారు. పార్లమెంట్ సమావేశాలకు రోజూ సైకిల్పైనే వెళ్లడం ద్వారా ఆయన అప్పుడే ఒక స్పష్టమైన సందేశాన్ని దేశానికి ఇచ్చారు. అధికార హోదా ఉన్నప్పటికీ ఆడంబరాలకు దూరంగా ఉంటూ, సాధారణ ప్రజల మాదిరిగానే ప్రయాణించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. మరోవైపు రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో సైకిల్ ప్రయాణమే ఉత్తమ ప్రత్యామ్నాయమని ఆయన ఆచరణతో చాటిచెప్పారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆయన ఫొటోలు,



వీడియోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. 'ఇది పబ్లిసిటీ స్టంట్' అని విమర్శించిన వారికి కూడా ఏళ్లుగా నిరంతరం అదే జీవనశైలిని కొనసాగిస్తూ తన పనితీరుతోనే సమాధానం ఇచ్చారంటూ పలువురు ప్రశంసిస్తున్నారు. 'మోదీ చెప్పకముందే ఇంధన పొదుపు పెడుతున్నారు. విజయనగరం నేల నుంచే నిరాడంబరతకు చిరునామాగా నిలిచిన కలిశెట్టి అప్పలనాయుడు, ఇప్పుడు దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అధికారంలో ఉన్నా అహంకారం లేకుండా, ప్రజలకు ఆదర్శంగా నిలవొచ్చని ఆయన నిరూపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై చర్చలు మాటల్లోనే పరిమితమవుతున్న ఈ కాలంలో, సైకిల్పై పార్లమెంట్కు వెళ్లే ఎంపీగా కలిశెట్టి అప్పలనాయుడు చూపిస్తున్న నిబద్ధతకు సర్వత్రా ప్రశంసలు

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111